# దిక్కులేని వనిత +

రచన:
శ్రీ. కె. రాజేశ్వర్

ప్రొద్దు వాలింది. సూర్యుడు పడమటి కొండ చాటున దాగాడు. సంధ్యారాగం కడిగి వేసినట్లుంది. సంధ్య పోయినే అన్న చింతతో నిశాకాంత చీకటి జింక చర్మం కట్టుకొంది. రవి అస్తమించాడన్న వార్త తెలియగానే రేరాజు విరాగై బయలుదేరాడు.

నక్షత్రాల మెరిసే పూసినపూల చెట్లతో అందంగా వుందాతోట. కాదు కాదు గార్డెన్. ఆ గార్డెన్‌లో జంటలు జంటలుగా యువతి యువకులు కూర్చుండి కబుర్లు చెప్పుకుంటున్నారు.

రేరాజు తన చల్లని కిరణాలను, భూమిపై వెదజల్లి చూపరులకు ఆనందాన్ని కల్గిస్తున్నాడు. ఆ ఆనందసమయములో కాయకష్టం చేసి అలసిపోయి వచ్చినవారు, చల్లని గాలికి తమ తమ కష్టాలనే మరిచి మధుర జగత్తులో విహరిస్తున్నారు. కొద్ది దూరంలో ఇద్దరు యువకులు కూర్చుండి ఏమో మాట్లడుకొనుచున్నారు.

ఆ యువకులలో ఒకడు 'శేఖర్ రేపు ఆదివారం కనుక ఎక్కడికయిన వెళ్ళి వస్తామా'? ఎటో చూచుచు ప్రశ్నించాడు. 'ఓ...అలాగే చంద్రం తప్పక వెల్దాము కాని...ఎక్కడికి?'

'ఎక్కడికేమి అజంత ఎల్లోరా గుహలను చూడటానికి.' అన్నాడు చంద్రం!

'చాలసార్లు చూశాం కాదా! మళ్ళి మళ్ళి చూడటం దేనికి' అతని మాటలో ఉత్సాహము లేదు ఎదో ఆలోచనలో యున్నాడు.

'అదికాదు బ్రదర్! నాకు ఎన్ని సార్లుచూచినా మళ్ళి చూడాలనిపిస్తుంది. ఎందుకనగా చిత్రకారుని కళా నైపుణ్యం ఒక్కొక్క శిల్పం చూస్తు నిల్చుంటె తనవి తీరదు. చరిత్ర ప్రసిద్ధమైన ఎల్లోరాగుహలను చూడటానికి దేశీయులు విదేశీయులు ఎన్నోసార్లు చూచివస్తున్నారు' అని చిన్న లెక్చర్ ఇచ్చాడు.

'సరే బ్రదర్ నీవు ఎలా తోస్తే అలాగే చేయి' అన్నాడు శేఖర్. దానితో తనకేమి సంబంధం లేనట్లు.

చంద్రం ఎటో చూచి అకస్మతుగా లేచి నిలబడ్డాడు 'శేఖర్ ఆ స్థంభం దగ్గర కూర్చున్నది హేమలత కాదూ?' ప్రశ్నించాడు. 'ఓ...ఓ...అందుకా నీ ఆరాటం! నేను ఇంక ఏదో అనుకున్నాను....అయితే పోయివస్తావా?' కోపన చేసే దోరణిలో ప్రశ్నించాడు. 'మీ అనుజ్ఞ అయితే తప్పకుండ' రాజు ఆజ్ఞకోసం వేచియున్న సేవకుని మాధిరిగా నిలబడ్డాడు చంద్రం.

'సరె వెళ్ళు బ్రదర్ మనస్సంత అక్కడ పెట్టి శరీరం ఇక్కడ ఎందుకు, దీన్ని కూడ తీసుకెళ్ళు బ్రదర్!'

చంద్రం మెల్లగా నడుచుకుంటూ వెళ్ళి అక్కడ కూర్చునియున్న యువతి కండ్లు మూశాడు. ఆమె అతిని రెండు చేతులు పట్టుకొని 'ఇంక దాగుడుమూతలుఎందుకు మహాశయా' అంది చిలిపిగా నవ్వుమూ.

చంద్రం చేతులుతీసి ఆమె ప్రక్కనే చతికిలబడ్డాడు. ఆమె వొంటినుండివస్తున్న సువాసనలు చంద్రంకు మత్తెక్కించాయి. 'హేమ? నేనే వచ్చానని ఏలా తెలుసుకొన్నావు?' అమాయకంగా ప్రశ్నించాడు చంద్రం. ఆమె నవ్వింది. చాల సేపటివరకు వారు ఈలోకాన్నే మరిచి మాట్లాడుకున్నారు. 'హేమా వెల్దామా?' అని లేచాడు. అతన్ని అనుసంరించింది హేమలత.

'హేమ సినిమా కెల్దామా?' అని దారిలో నడుస్తునే ప్రశ్నించాడు చంద్రం?

'వద్దండి నోట్సు వ్రాసుకోనే దుంది' అన్నది హేమలత.

'సరే పద' అని ఆమెను రూంలో దిగవిడిచి తన రూం కెళ్ళాడు.

× × ×

ఉదయం 7 గంటల వేళ చంద్రం గదిలో ఎలక్ట్రిక్ బల్బ ఇంక వెల్గుతునే యున్నది.

ఒక యువకుడు తలుపు తట్టాడు. తట్టిన కొద్ది సేపటికి కండ్లు నులుపుకుంటు బయటికి వచ్చాడు చంద్రం. ఎదుటి వ్యక్తిని చూచి 'హల్లో సుధాకర్' అన్నాడు చంద్రం.

'హల్లో' అని ఆ యువకుడు లోనికి దారి తీశాడు. అతన్ని చంద్రం అనుసరించి చెరో కూర్చిలో కూలబడ్డారు.

'ఏం బ్రదర్ ఇంత ఆలస్యంగా నిద్రలేచావు,' అడిగాడు సుధాకర్.

'రాత్రి ఆలస్యంగా నిద్రపోయాను అందుకు బ్రదర్' అన్నాడు చంద్రం.

'అరే నేను మరిచిపోయి అడిగాను రాత్రి సెకండ్‌షో చూచావుకదు'గొప్ప రహస్యాన్ని కనుగొన్న డిటెక్టులాగ అన్నాడు సుధాకర్.

'లేదు బ్రదర్ సినిమా కెళ్ల లేదు' అన్నాడు చంద్రం.

'అరే నేను పొరపడ్డాను శేఖర్, హేమలత సినిమా

కొచ్చారు. నీవు వెనుక వస్తున్నావేమో యని ఊహించాను' అతి నెమ్మదిగా చెప్పారు.

'ఏమిటి శేఖర్-హేమలత సినిమాకు వచ్చారా! లేదు నీవు పొరపడియుంటావు' అతని మనస్సులో ఏదో అనుమానము పీలిస్తునే యున్నది.

'కాదు బ్రదర్ నేను చూచాను, వారితో మాట్లాడాను కూడ' తన తెలివికి తానే మురిసిపోతువున్నాడు సుధాకర్.

'ఆ సరే బ్రదర్ కెమిస్ట్రీనోటు బుక్ ఇస్తావా? నే వెళ్తాను' అన్నాడు సుధాకర్. చంద్రం నోటుబుక్ ఇవ్వగానే వెళ్ళిపోయాడు సుధాకర్.

చంద్రంకు మతి పోయినంత పనైయింది. అసలు హేమలత శేఖర్ ఏ సమయములో కూడ మాట్లాడటం కూడ అగుపడలేదు. అసలు వారిద్దరికీ పరిచయం కూడ నేను చేయలేదు. ఇందులో ఏదో రహస్యంవుంది దాన్ని తెలుసుకోవాలి.

నేను సినిమాకు రమ్మంటే ఎందుకు రాలేను యని బొంకింది. పరిపరి విధములుగా ఆలోచించుకుంటు బాత్ రూమ్‌లో వెళ్ళి కాలకృత్యములు తీర్చుకొని కాఫీ త్రాగి హేమలత రూమ్ కెళ్ళాడు. తలుపు తట్టటానికి చేయెత్తే సరికి లోపలినుండి పకపక నవ్వులు వినిపించాయి. చంద్రం అక్కడ కొద్ది దూరములో యున్న కిటికీ వద్ద వెళ్ళి చూచాడు.

ఆశ్చర్యం. లోపల హేమలత - శేఖర్ ఎదురుగా కూర్చుండి నవ్వుకొనుచున్నారు.

చంద్రం హృదయములో కోపాగ్నిజ్వాలలు దహించుకపోవుచుండెను, పిడికిలి బిగించి వారు ఏమి మాట్లడెదరో విన్నాడు.

కొద్ది సేపటికి లోపలినుండి మాటలు వినబడసాగింది.

'హేమ మన విషయం ఎవరికి తెలియకూడదు జాగ్రత్త' అ హెచ్చరించాడు శేఖర్.

'తెలిస్తే ఏమవుతుంది?' అమాయకంగా ప్రశ్నించింది హేమలత.

'మీ ఇద్దరి పెళ్ళి జరిగిన తరువాత తెలిస్తే పరవాలేదు.' అన్నాడు శేఖర్.

'నా కెందుకో భయంగావుంది!' అన్నది హేమలత.

'నీవేమీ కంగారు పడకు నేనున్నానుగా!' అని లేచాడు శేఖర్.

'వెళ్తావా?' అని అడిగింది హేమలత.

'అవును అర్జెంట్ పనుంది రాత్రి వస్తాను' అని వెళ్ళిపోయాడు.

చంద్రం నిలువున వుద్రేకముతో వూగిపోయాడు. మిత్రద్రోహి. నాతో ఏమీ తెలియనివాని లాగుండి హేమతో ఛీ...ఛీ...పాడు స్నేహితం అదికాక నా పెళ్ళి ఆట-నాకు, ఒక కులటకు పెళ్ళా? నన్ను ఏదో రొంపిలోనికి లాగటానికి ప్రయత్నిస్తున్నారన్న మాట! సమయానికి వచ్చి ఈ రహస్యం తెలుసుకోకుంటే ఏమయ్యేదో! ఇంక వీడు రాత్రి వస్తాడట రాని. నాతో చేసిన ప్రేమనాటకాలు తల్చుకుంటే అబ్బా ఏమని చెప్పాలి! నాలో అణిగియున్న కామోద్రేకాన్ని లేపి నాతో నంగనాచిల నాటకమాడుతున్న ఈ కులటకు బుద్ధి చెప్పాలి! ఎలా? తనలో తానే కొద్ది సేపుచర్చించుకొని చివరికి ఒక నిశ్చయానికి వచ్చి అక్కడినుండి కదిలాడు. అదే సమయములో హేమలత, బయటకు రావడము చంద్రం రోడ్డు దిక్కు పడి వడిగా నడిచిపోవటం చూచిన హేమలత 'చంద్రం! చంద్రం!' యని రెండు సార్లు పిలిచింది. కాని చంద్రకు వినిపించినా వినకుండ వెళ్లిపోయాడు. హేమలత నివ్వెరపోయింది.

చంద్రం ఎప్పుడు వచ్చాడు! శేఖర్ నేను మాట్లాటం చూచాడా! అని పరిపరి విధాల ఆలోచించుకొనుచుండెను.

× × ×

రాత్రి 12 గంటల సమయము.

అమావాస్య చీకటి, ఆకాశములో నల్లని కారుమేఘాలు విచ్చల విడిగా వీరవిహారము చేస్తున్నాయి. ప్రకృతి నిశ్శబ్దముగా యుంది జనసంచారం మాటుమనిగింది.

హేమలత రూమ్‌లో ఇంకా దీపం వెలుగుతూనే యున్నది. ఆమె ఒంటరిగా కూర్చుని ఏదో ఆలోచించుచున్నది. క్షణక్షణమునకు రోడ్డు వైపు చూస్తోంది.

అంతలోనే ఒక ఆకారము మెల్లమెల్లగా వచ్చింది. కాని అంతలోనే కారు హారన్ ఇంటిముందు మ్రోగింది. చటుక్కున ఆ ఆకారం అలమారుచాటున దాగింది. కొద్దిగా చప్పుడైంది. హేమలత వెనుతిరిగి చూసింది ఎవరూలేరు ఏదో లే అని వూరుకుంది.

అంతిలోనే హేమ తలుపు వేసుకోక తెరిచేయుంట వలన శేఖర్ వస్తూనే అడిగాడు.

హేమా! తలుపులు వేసుకోక తెరిచి యుంటివా?

'అన్నయ్యా! ఇక నీవు రావనుకున్నాను. నాయందుదయయుంచి ఇప్పటికైనా వచ్చినందుకు నేను ధన్యురాలిని. నన్ను వేదిస్తున్న సమస్యలను పరిష్కరించగలవని వేయి కన్నులతో నిరీక్షిస్తున్నాను' అంది హేమలత. ఆమె ముఖం విచారవదనంగా యుంది.

ఏమిటి హేమ ఈవేళ ఎందుకో కంగారు పడుతున్నావు అని ఏమిటి అనుమానంగా ప్రశ్నించాడు శేఖర్.

'ఏం లేదన్నయ్యా! చంద్రం కనిపించాడా!' అడిగింది హేమలత.

'లేదు, ఏం' అతనితో ఇప్పుడు మనకేమిపని అన్నట్లు వుందాతని ధోరణి.

'ఇవాళ ప్రొద్దున ఇక్కడికి వచ్చి మన మాటలు విన్నాడనుకుంటా, నీవు అటు వెళ్ళగానే నేను రూమ్ నుండి బయటికి వచ్చేసరికి చంద్రం వెళ్ళిపోవడం చూచి పిలిచాను కాని అతడు పలకలేదు ఆగలేదు. ఇంక వడివడిగా సాగిపోయాడు. అప్పటినుండి నా మనస్సులో మనస్సు లేదు' అంది హేమ, మంద పూరితమైన కంఠములో.

హేమ నేను యున్నప్పుడే చంద్రం ఇక్కడికి వచ్చాడంటావా!
ఎంతో నెమ్మదిగా ప్రశ్నించాడు శేఖర్.

హేమలత నిర్ఘాంత పోయింది ఎందుకనగా ఈ విషయం వినగానే కంగారు పడవలసిన మనిషి ఎంతో నెమ్మదిగా సావధానంగా అడిగేసరికి తుదకు "అవును అన్నయ్యా" అని అనగల్గింది.

వీరి మాటలు, వీరు సంభాషించుకొనే పద్ధతి అలమారు చాటున దాగిన ఆకారములో చలనం కలిగించాయి. మొత్తానికి హేమలత శేఖర్‌ని అన్నయ్యా అని సంబోధించటం వినగానే ఆశ్చర్యములో మునిగి దగ్గాడు. ఆ చప్పుడుకు శేఖర్ హేమలత అలమారు దగ్గరికి వచ్చి చూడటం, ఆ వెలుగులో ఆకారంయొక్క రూపం చూచి ఇద్దరూ ఆశ్చర్యపోయారు...అతడు చంద్రం.

చంద్రంయొక్క నవనాడలు అవమానంచే దహించుక పోసాగాయి!

తుదకు శేఖర్ ఆశ్చర్యమునుండి తేరుకొని "చంద్రం ఏమిటిదంతా?" అని ప్రశ్నించాడు అతి శాంతముగా.

"శేఖర్ నన్ను క్షమించు! నేను మూర్ఖున్ని! చాల పెద్ద పొరపాటు చేశాను! శేఖర్ నీయొక్క హృదయాన్ని అర్థం చేసుకోలేక పోయానంటే అది నా బలహీనతవలన శేఖర్" అవమానముతో దహించుక పోతున్న వికల మనస్సుతో అన్నాడు చంద్రం "చంద్రం పొరపాటు ప్రతి మనిషిలో జరుగుతుంది. దానిని సరిదిద్దుకొని సత్యాన్ని తెలుసుకోవటం చాల అవసరం.' అన్నాడు శేఖర్.

అందరు కుర్చీలలో కూర్చున్న తరువాత చంద్రం ఎటూ నిర్ణయించుకొనలేక 'శేఖర్ మీ ఇద్దరు అన్న చెల్లెండ్రు అయినప్పటికిని రహస్యంగా వుండటానికి కారణం?' సావధానంగ ప్రశ్నించాడు చంద్రం.

'చంద్రం! చెప్పుతాను అతి శ్రద్ధతో విను.' అన్నాడు శేఖర్. ఆతురతో శేఖర్ వైపు చూడసాగాడు చంద్రం! హేమలత మాత్రం. తలదించుకొని నేలచూపులు చూస్తోంది.

ఒకసారి గొంతు సవరించుకొని చెప్పసాగడు శేఖర్.

'చంద్రం!'

దాదపు నాలుగు సంవత్సరముల నాటి కథ. అంటే నీకు నాతో అప్పుడు పరిచయం లేదు. నేను ప్రతిదినం సముద్రపు ఒడ్డున కూర్చుండి సముద్ర తరంగాలను లెక్కిస్తుండేవాన్ని. కాని వాటికి ఒక్కలెక్క అన్నది లేదు. ఎప్పటి మాదిరిగానే ఒకరోజు ఇసుక తిన్నలమీద కూర్చుండి సముద్రములోనికి చూస్తూ కూర్చున్నాను. చాలసేపటికి లేచి నిలబడి చుట్టు చూచాను. నేను తప్ప ఇంక ఎవరూ లేరు ఆ ప్రదేశములో. కాని అంతలోనే ఒక యువతి వడివడిగా సముద్రము వైపు పోయి గబుక్కున సముద్రములో దూకింది, క్షణాలమీద జరిగిపోయింది! నేను తొందరగా సముద్రములోనికి దూకి ఆమెను ఒడ్డుకు చేర్చాను! కొద్దిసేపటికి ఆమెకు తెలివచ్చింది మరి కొద్ది క్షణాల్లోనే లేచి నిలబడి నా వైపు భయంగా చూడసాగింది. నేను, చెల్లాయి భయంలేదు. నీవేమి కంగారు పడకు! నీవు ఈవిధంగ ఆత్మహత్య చేసుకోటానికి కారణం?' అని అడిగాను.

ఆమే నా మాట మీద మళ్ళీ కూర్చుంది నెమ్మదిగా. ఈ విధంగా చెప్పింది-ఆమె చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించారట అప్పటినుండి ఆమె తన మేనత్త వద్ద పెరిగిందట. పెరిగి యుక్త వయస్సు వచ్చిన తరువాత ఆ మేనత్త ఎవరో తుంటరి వెధవకు డబ్బుకు ఆశపడి ఆ యువతిని పెండ్లిచేసి ఇస్తానందట. కాని ఆ యువతి ఒప్పుకోలేదు. తుదకు వాళ్ళు అత నాల చీవాట్లు పెట్టి బలవంతముగానైనా పెండ్లి చేయటానికి సిద్ధపడేసరికి ఆత్మహత్య చేసుకోబోయిందా యువతి!

ఆ యువతిని రక్షించి, ఆమెకు ఒక ఇంటినికొనిచ్చి స్వంత చెల్లెలా చూచుకొంటూ ఆమెను చదివించుచున్నాను. కాని నేనే చదివించుచున్నట్లు ఆమెకు తప్ప ఎవ్వరికి గుర్తులేదు. ఒకవేళ ఎవరికైన గుర్తు అయితే మళ్ళీ మా

(తరువాయి 18వ పేజీలో)

# సూక్తిమాలిక

ఒరే సోమరిపోతూ! పిపీలికాలదగ్గరకు వెళ్లు వాటి శ్రమను చూసి బుద్ధి తెచ్చుకో!

—బైబిల్.

ఏదైనా వస్తువు శ్రమించనంతరకు ఎవడికీ ప్రాప్తించదు.

—గార్ ఫీల్డు.

ప్రపంచంలో శిష్టాచారాల ద్వారా ఏ మనుష్యుడైనా ఔన్నత్యాన్ని పొందలగలడు.

—అనాయ్.

నీవేం కోరుకొన్నా, దానిని చిరునవ్వుల బలంతో సంపాదించు. కాని కత్తితో కాదు.

—షేక్స్పియర్.

ఆరోగ్యమైన శరీరం ఆత్మకు అతిథిశాల వంటిది. అస్వస్థతగల శరీరం కారాగారంతో సమానం,

—బేకన్.

మన శబ్దాలకు రెక్కలుంటాయి, అయినప్పటికీ మనం కోరిన దగ్గరకు అవి ఎగిరి వెళ్లలేవు,

—జార్జ్ ఇలియట్.

న్యాయ సమ్మేళనంతో శబ్దాలకు ఎంత శక్తి వుంది!

—బైబిల్.

ప్రశంసలు మూర్ఖులవల్ల పొందడం కన్నా బుద్ధివంతులచే తిట్లు తినడం మంచిది.

—షేక్స్పియర్.

విజయం ఎంత సుందరమో అంత విలువైనది కూడ,

—బావుఫ్లర్స్,

ఓడిపోవడమే విజయం వంటి యుద్ధాలు చాలా వున్నాయి.

—గాంధీ.

వివాహానికి భీతిల్లి వెనక్కు మళ్ళేవాడు, యుద్ధభూమిలో పలాయన మంత్రం చిత్తగించే పిరికివాళ్ళతో సమానం.

—గాంధీ.

రోదించని యువకుడు అడవి మనిషి. నవ్వని వృద్ధుడు తెలివి తక్కువవాడు.

—జార్జ్ సంతాయన్.

నా శబ్దాలు మీదను ఎగురుతున్నాయి. కాని ఆలోచనలు భూమిమీదే వుండి పోతున్నాయి. ఆలోచనలు శబ్దాలు లేకుండా ఎన్నడూ స్వర్గానికి వెళ్లలేవు.

—షేక్స్పియరు.

జీవితం మీద నీకు ప్రేమ వుందా? అయితే సమయాన్ని వ్యర్థంగా గడిపివేయవద్దు. ఎంచేతంటే దీనితోనే జీవితం చేయబడింది.

—బైబిల్.

(సేకరణ. అనువాదం-చిత్రభాను)

---

(13వ పేజీ తరువాయి)

నాన్నకు తెలుస్తుందని, నీకు తెలిస్తే ఎందుకు చెప్పలేదంటావు, నీవు మాటల సందర్భములో 'శేఖర్ మీ చెల్లె హేమలత...గబుక్కున అనేశావంటే ఎవరైన వింటారని నీకు చెప్పలేదు. ఇంతే రహస్యంగా వుండటానికి కారణం!' అని ముగించాడు శేఖర్. శేఖర్ నీ హృదయాన్ని అర్థం చేసుకోవటం కష్టమోయి తమాషగా అన్నాడు చంద్రం.

'ఏది ఏమైనా పెళ్ళి ఎప్పుడు నిర్ణయించారు బావగారు' హాస్య ధోరణిలో ప్రశ్నించాడు శేఖర్.

హేమలత చంద్రం ఒకరి ముఖం ఒకరు చూచుకొన్నారు. వారి పవిత్రమైన ప్రేమకు తనలో తానే ముసి ముసిగా నవ్వుకొన్నారు! 'చంద్రం! దిక్కులేని వనితను ఇన్ని దినాలు కాపాడి ఇక నీచేతుల్లో పెడుతున్నాను జాగ్రత్తగా చూచుకోగలవని ఆశిస్తున్నాను.' అన్నాడు శేఖర్. తన స్వంత చెల్లెలిని అప్పగించినంత బాధపడ్డాడు.

'నా ప్రాణ సమానంగా కాపాడుకోగలను' అన్నాడు చంద్రం. హేమలత శేఖర్ వైపు ఒకసారి చూచి ఆనందభాష్పలను రాల్చింది.